స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, మే 7 : స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తో కలిసి తనిఖీ చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ల నిర్వహణ, మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టొప్పో, ఎం డేవిడ్, ఆర్డీవో అలివేలు, ఏఎస్పీ చెన్నయ్య, డిప్యూటీ సీఈవో నర్మద, డీపీవో హరిప్రసాద్, డీహెచ్ఎస్‌వో మరియన్న, గ్రౌండ్ వాటర్ డీడీ సురేశ్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

గార్ల, మే 7: రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష వైద్యులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన ముల్కనూర్ పీహెచ్‌సీ తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీ, సీహెచ్‌వో కృష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సీహెచ్‌వో సక్కుబాయి పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలి

మహబూబాబాద్, మే 7 : ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు డేవిడ్, లెనిన్‌వత్సవ్ టొప్పో, నోడల్ అధికారులతో కలిసి పార్లమెంట్ ఎన్నికలపై సమీక్షించారు. ఎన్నికలు సమీపిస్తున్నందున నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

నెల్లికుదురు : కారుగుర్తుకు ఓటు వేయాలని కూలీలను అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కురవి: అయ్యగారిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి కవిత కుమార్తె మహతి

మహబూబాబాద్ : 23వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ శ్రీదేవి



డోర్నకల్: ఇంటింటా ప్రచారం చేస్తున్న వార్డు కౌన్సిలర్లు శరత్, అరుణ

కారు జోరు

- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు
- మానుకోటలో కవిత తరపున విస్తృత ప్రచారం
- ఆప్యాయంగా పలుకరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తున్న నేతలు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కారు దూసుకెళ్తున్నది. బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత తరపున పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఊరూరా.. వాడ వాడలా తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నెల్లికుదురు మండలం మైలసముద్రం కుంట వద్ద ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పాల్గొన్నారు. 'అభివృద్ధి చేసింది ఎవరో.., ఓట్లు దండుకొని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది ఎవరో'.. ప్రజలు ఆలోచించాలన్నారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో పార్టీ నేతలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు కవిత తరపున ప్రచారం నిర్వహించారు.

దంతాలపల్లి, మే 7: నమ్మిన ప్రజలను కాంగ్రెస్ నట్టేట ముంచిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని బీరిశెట్టిగూడెం, నిదానపురం, ఆగపేట, రామవరం, తూర్పుతండా, పెద్దముప్పారం, దంతాలపల్లి గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, బీఆర్ఆర్ మండలాధ్యక్షుడు వేణు, జిల్లా నాయకుడు మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, ఎంపీటీసీ రమణారెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు వీరస్వామి, మాజీ సర్పంచ్‌లు నెహ్రూనాయక్, నరేశ్ తదితరులు ఉన్నారు.

కార్యకర్త సైనికుల్లా పని చేయాలి ..

నెల్లికుదురు: కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మకుండా, ప్రజల పక్షాన నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని మైలసముద్రంకుంట వద్ద ఉపాధి కూలీలతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవితను గెలిపించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. మానుకోట ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవడానికి కార్యకర్తలు మే 13వరకు సైనికుల్లా పని చేయాలని కోరారు. జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, రైతుబంధు సమితి మాజీ జిల్లా కో ఆర్డినేటర్ బాలాజీనాయక్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం, సొసైటీ చైర్మన్లు గుండా వెంకన్న, దేవేందర్‌రావు, నల్లాని నవీన్‌రావు, పులి రామచంద్రు, రమేశ్ పాల్గొన్నారు.



ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దంతాలపల్లి : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కపట హామీల కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

కురవి: బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించి, కపట హామీల కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత కూతురు మహతి అన్నారు. మంగళవారం కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ బజ్జూరి ఉమతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బజ్జూరి వెంకట్‌రెడ్డి, షహీదా, దూదిమట్ల లింగన్న, లక్ష్మణ్, రమేశ్ పాల్గొన్నారు.

కవితను ఆశీర్వదించాలి

మహబూబాబాద్: మహబూబాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను మరోసారి గెలిపించాలని 23వ వార్డు కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి కోరారు. మంగళవారం ఆమె స్థానిక బీఆర్ఎస్ నాయకులతో 23వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మహబూబ్ పాషా, నాయకురాలు హరిత, నిహాల్, కృష్ణ, మార్నేని రఘు, సత్యనారాయణ, యశ్వంత్, ఫిరోజ్, జరుపుల బాలు, పిట్టల సతీశ్, మహేశ్, ఎక్బాల్, నరేశ్ పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కౌన్సిలర్ కందుల అరుణ కోరారు. మంగళవారం ఆమె డోర్నకల్ పరిధిలోని సుభాష్ స్ట్రీట్‌లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోరగల్ల శరత్‌బాబు, నాయకులు కందుల మధు పాల్గొన్నారు.

చిన్ననాగారంలో ప్రచారం చేస్తున్న నాయకులు

కేసముద్రంలో..

అభివృద్ధికే పట్టం కట్టాలి

ఇనుగుర్తి: తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను మరోసారి పార్లమెంటుకు పంపాలని చిన్ననాగారం బీఆర్ఎస్ అధ్యక్షుడు మద్దెల సుధాకర్ కోరారు. ఆయన వెంట యూత్ డివిజన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు భూక్యా బాలాజీనాయక్, కొండయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

కేసముద్రం : బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నీలం దుర్గేశ్, కముటం శ్రీనివాస్, సంకపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సట్ల శ్రీనివాస్, రడం శ్రీనివాస్, శ్రీరంగం పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

కురవి, మే 7 : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో జిల్లాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా మహబూబాబాద్ జిల్లాకు 10 శిక్షణ శిబిరాలు ఇవ్వగా, కురవి మండలం రాజోలులో మంగళవారం ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంప్‌ను రాజోలు ఉన్నత పాఠశాల హెచ్ఎం అల్ల రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 వరకు శిక్షణ శిబిరం కొనసాగుతుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉపయోగించుకోవాలన్నారు. ఫుట్‌బాల్ జాతీయస్థాయి క్రీడాకారులు రవి కుమార్, విజయ్ చందర్, శ్రీనా థ్, రాజోలు పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

తొర్రూరు, మే 7: బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు కోరారు. మంగళవారం వారు మండలంలోని మాటేడు గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఓటుతో ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాస్, ఎల్ కొమురారెడ్డి, బొల్లం వెంకన్న, మహాంకాళి దేవేందర్, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు. తొర్రూరులో ఇంటింటి ప్రచారంలో ఎన్నమనేని శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కౌన్సిలర్ చకిలేల అలివేణి, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : మాటేడులో ఇంటింటా ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు సీతారాములు

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

పెద్దవంగర: బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ అన్నారు. మంగళవారం వారు మండలంలోని పెద్దవంగర, ఉప్పరగూడెం, కొరిపెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క నిరుపేదకూ న్యాయం జరగలేదన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఓటుతోనే ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. నాయకులు సుధీర్‌కుమార్, సమ్మయ్య, జ్ఞానేశ్వరాచారి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ముజీబుద్దీన్, రఘు, షర్ఫొద్దీన్, వేణుసాగర్, ధర్మపాల్, వెంకన్న, భిక్షపతి పాల్గొన్నారు.

6వ వార్డులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

తొర్రూరు: బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా మున్సిపాలిటీలోని 6వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న స్థానిక నాయకులతో కలిసి సవర్లచ్చమ్మ గుడిలో కొబ్బరికాయ కొట్టి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. మున్సిపల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ సోమేశ్వర్‌రావు, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ దొంగ గ్యారెంటీలను నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో మోసపోయామని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పల్ల వెంకన్న, మంగళపల్లి యాకయ్య, మంగళపల్లి నాగరాజు, వినయ్‌కుమార్, మల్లయ్య, యాకయ్య, తొల్ల కృష్ణ, డిష్ మురళి, గార వీరాస్వామి, చిలుక మల్లేశ్, దయాకర్, సుధాకర్, మురళి, చంటి, శ్రీకాంత్, వెంకటేశ్, మహేశ్, విజయ్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

మహబూబాబాద్ రూరల్, మే 7 : ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీని ఓడించాలని తెలంగాణ పీపుల్ జాయింట్ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ మైస శ్రీనివాసులు కోరారు. మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేసిందన్నారు. షేక్‌జానీ, లక్ష్మయ్య, శ్రీనివాసులు, వెంకన్న పాల్గొన్నారు.

మోదీ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రచారం చేస్తున్న సభ్యులు

అల్లూరి ఆశయాలను కొనసాగిస్తాం

ఇనుగుర్తి :అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

గార్ల, మే 7: అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మంగళవారం మండల కేంద్రం లో తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అ ల్లూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్, మండల అధ్యక్షుడు మాలో త్ శాంతికుమార్, వీరన్న, రమేశ్, పెద్దన్న, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి: అల్లూరి సీతారామరాజు ఆశయాలను కొనసాగిస్తామని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న అన్నారు. అల్లూరి వర్ధంతిని మం గళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎన్నికలకు సహకరించాలి

కొత్తగూడ, మే 7 : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మహబూబాబాద్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ రితిక్ రాజ్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, ములుగు అడిషనల్ కలెక్టర్ శ్రీజ కోరారు. కొత్తగూడ మండలంలోని సమస్యాత్మకమైన గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లలో వసతులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, గూడూరు సీఐ బాబురావు, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

కేసముద్రం, మే 7: అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మంగళవారం సాయంత్రం మం డల కేంద్రంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురిని అదుపులోకి విచారణ చేపట్టగా, వారి వద్ద 1.100కిలోల ఎండు గంజాయి దొరికింది. దానిని స్వాధీనం చేసుకొని ఇనుగుర్తి మండలానికి చెందిన చీదురు హరీశ్, నాగవెల్లి వెంకటప్రసాద్, బేతమల్ల మనోహర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పీడీఎస్ బియ్యం..

కొత్తగూడ, మే 7 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై దిలీప్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 4.5 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఆటోను కొత్తగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించి, ఆటో డ్రైవర్ పులిగిళ్ల భాస్కర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రూ.3లక్షల నగదు పట్టివేత

డోర్నకల్, మే 7 : డోర్నకల్ ఎస్సీ బీసీ కాలనీ చెక్ పోస్టు వద్ద రూ.3లక్షల నగదును సిబ్బంది మంగళవారం పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గార్ల పట్టణానికి చెందిన ఏ అశిష్ ఖమ్మం నుంచి బైక్‌పై వస్తుండగా డోర్నకల్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు ఆపి తనిఖీ చేశారు. అతడి వద్ద రూ.3 లక్షలు పట్టుబడ్డాయి. ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఉపేందర్‌రావు, చెక్ పోస్టు సిబ్బంది కిషన్‌నాయక్, జావీద్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

దంతాలపల్లి, మే 7: విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందిన ఘటన మండలంలోని దాట్ల గ్రామంలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన రైతు చెన్నమల్లు తన గేదేను మేత కోసం తీసుకెళ్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరా అవుతున్న ఎర్త్‌వైర్ తగలి అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే రూ.70వేల విలువైన గేదె మృతి చెందినట్లు రైతు విలపించాడు.

మృతి చెందిన గేదె

ఎన్నికల్లో పోలీసుల పాత్ర కీలకం

మహబూబాబాద్ రూరల్, మే 7 : ఎన్నికల్లో పోలీసుల పాత్ర కీలకమని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేసిందన్నారు. షేక్‌జానీ, లక్ష్మయ్య, శ్రీనివాసులు, వెంకన్న పాల్గొన్నారు.

Form C-1

(For Candidate publish in Newspapers, TV.)

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **MALOTH KAVITHA, W/o Bhadrunayak, Aged 44 Years, Resident of H.No.6-1-94/6/D, Kondapally Gopal Rao Nagar, Kankar Boad, Mahabubabad Town, Mahabubabad District, Telangana- 506101.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**16-MAHABUBABAD (ST) PARLIAMENTARY CONSTITUENCY, TELANGANA**

I, **MALOTH KAVITHA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl No.	(A) Pending cases			
	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1)	CC NO.23/2016 SPL. JFCM(PCR) COURT AT WARANGAL	FIR NO.121 OF 2014, Police station: BODRAI GOLLAGUDEM, GUDUR, MAHABUBABAD DIST.	Case is under investigation.	U/S.171(e)(f) 188 R/w. 34 IPC Sec. 127(a) RP Act. It is alleged that the candidate distributed money to voters and violated Model Code of conduct.
2)	Not Applicable	FIR NO.53 OF 2024 Police Station:DUMMUGUDEM, BHADRADI KOTHAGUDEM DISTRICT	Case is under investigation.	U/S.188,171(C) Of IPC. It is alleged that the candidate attended a meeting without prior permission and violated Model Code of conduct.

(B) Details about cases of conviction for criminal offences

Sl No.	Name of Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-
2	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-

Sd/-
MALOTH KAVITHA

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **ORUGANTI MEENA, W/o. UPENDER** (New Name), previously called **TANGELLIPELLY MEENA, D/o. YAKAIAH** (Old Name), and resident of village Venktrampuram, Bayyaram Mandal, Dist.: Mahabubabad, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME

★I, **BHAIKAR LOKESHWAR RAO, S/o. RAMA RAO** (New Name), previously called **BAIKAR LOKESHWAR RAO, S/o. RAMA RAO** (Old Name), R/o. H.No. 13-2-120, Near: SSK Samaj, jyothi Colony, Mattewada, Warangal Dist.-506002, T.S., solemnly declare. NTW-17038

★I, **BHAIKAR ESHWARI BAI** (New Name) previously called **BAIKAR ESHWARI BAI, W/o. BHAIKAR LOKESHWAR RAO** (Old Name), R/o. H.No. 13-2-120, Near: SSK Samaj, jyothi Colony, Mattewada, Warangal Dist.-506002, T.S., solemnly declare. NTW-17039

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565